# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 222 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 01 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 222 01-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-






పైపైకి అంటున్న బంగారం వెండి ధరలు

## ప్రపంచాన్ని కలవరపెడుతున్న

# ఆహార వృథా..

## రెండో స్థానంలో భారత్

- ఆహార వృథాపై ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నివేదిక
- ప్రపంచవ్యాప్తంగా వృథా అవుతున్న ఆహారంలో భారత్ రెండో స్థానం
- దేశంలో ఏటా 7.81 కోట్ల టన్నుల ఆహారం చెత్తపాలు
- ప్రతి భారతీయుడు ఏడాదికి సగటున 55 కిలోలు వృథా చేస్తున్నట్లు వెల్లడి
- ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా 78 కోట్ల మంది ఆకలితో అలమటింపు



ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆకలితో అలమటిస్తుంటే, మరోవైపు అంతకు మించిన స్థాయిలో ఆహారం వృథా అవుతోంది. ఈ తీవ్రమైన వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతూ ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ) విడుదల చేసిన 'ఫుడ్ వేస్ట్ రిపోర్ట్ 2024' ప్రపంచ దేశాలను హెచ్చరిస్తోంది. ఈ నివేదిక ప్రకారం, ఆహారాన్ని అత్యధికంగా వృథా చేస్తున్న దేశాల జాబితాలో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో నిలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యూఎన్ఈపీ నివేదిక

- తరువాయి 2లో..



## గాజా శాంతికి

# ట్రంప్ ప్లాన్...

## స్వాగతించిన ప్రధాని మోదీ

**హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల**

**తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక**

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా,

- తరువాయి 2లో..

# ముగిసిన నైరుతి సీజన్

## మొదట కరవు.. చివర్లో వరదలు!

**నేటితో ముగిసిన నాలుగు నెలల నైరుతి రుతుపవనాల సీజన్**

**మొదట్లో కరవు ఛాయలు, ఆ తర్వాత భారీ వర్షాలతో మిశ్రమ అనుభవం**


**రాష్ట్రవ్యాప్తంగా 3.1 శాతం స్వల్ప లోటు వర్షపాతం నమోదు**

**గుంటూరు, కర్నూలు సహా నాలుగు జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు**

**కోనసీమ, ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాల్లో తీవ్ర వర్షాభావం**

**సీజన్ ముగిసినా వర్షాలు కొనసాగే అవకాశం**

అమరావతి సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఏపీలో నాలుగు నెలల పాటు కొనసాగిన నైరుతి రుతుపవనాల సీజన్ మంగళవారంతో అధికారికంగా ముగిసింది. ఈసారి రుతుపవనాలు రాష్ట్ర రైతాంగానికి మిశ్రమ అనుభవాలను మిగిల్చాయి. సీజన్ ఆరంభంలో వర్షాల కోసం ఎదురుచూసేలా చేసి కరవు ఛాయలను పరిచయం చేయగా, చివర్లో మాత్రం కొన్ని జిల్లాలను భారీ వర్షాలు, వరదలతో ముంచెత్తాయి. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సాధారణంగా 570.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, 553.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 3.1 శాతం మాత్రమే తక్కువ. రాష్ట్ర సగటు సాధారణంగా ఉన్నప్పటికీ, జిల్లాల మధ్య వర్షపాతంలో తీవ్ర వ్యత్యాసాలు కనిపించాయి. ముఖ్యంగా

- తరువాయి 2లో..

## వెనుకబడిన ప్రాంతాలకు..

# ఆ నిధులే కీలకం...


- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి




## పెట్టుబడులను ఆకర్షించడంలో

# మాకు ట్రాక్ రికార్డు ఉంది..

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు
- ఢిల్లీలో సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమం
- కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్‌లో ఏపీనే బెస్ట్ అన్న సీఎం
- నవంబర్‌లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించిన చంద్రబాబు




అమరావతి సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అనుసరిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. నవంబరు 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక

- తరువాయి 2లో..

## ప్రభుత్వ పనులను

# ప్రజల్లోకి తీసుకెళ్లండి..


- నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నేతలకు సీఎం ఆదేశం
- గత ప్రభుత్వం ట్రూ అప్‌తో బాదితే, మేం ట్రూ డౌన్‌తో తగ్గిస్తున్నామన్న చంద్రబాబు
- విద్యుత్ ఛార్జీల తగ్గింపు, సమర్థ నిర్వహణపై ప్రజలకు వివరించాలన్న సీఎం
- ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడి
- సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఓన్ చేసుకునేలా చూడాలని సూచన
- కూటమి పార్టీలు మరింత బలపడాలని నేతలకు పిలుపు



అమరావతి సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమర్థ, అసమర్థ పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలు కీలక అంశాలపై మాట్లాడారు. గత ప్రభుత్వం 'ట్రూ అప్' ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారం మోపిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం 'ట్రూ డౌన్' పేరుతో ఛార్జీలను తగ్గిస్తోందని చంద్రబాబు తెలిపారు. పీక్ అవర్స్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేయకుండా, స్వాపింగ్ విధానాన్ని అనుసరించడం వల్లే తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. సౌర, పవన విద్యుత్ వంటి సంప్రదాయేతర ఇంధన వనరులపై దృష్టి సారించామని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర

- తరువాయి 2లో..



## ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్

**ఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డు సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరు**

**ఏపీలో ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన**

**అవసరమైన భూమి, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ**

**సింగిల్ విండో విధానంలో వేగవంతమైన అనుమతులు ఇస్తామని వెల్లడి**

అమరావతి సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు

- తరువాయి 2లో..



## ఏపీకి రండి - పెట్టుబడులు పెట్టండి...


**దక్షిణ కొరియా కంపెనీలకు మంత్రులు ఆహ్వానం**

**లిసియోల్ లో కొనసాగుతున్న మంత్రులు నారాయణ,జనార్ధన్ రెడ్డి పర్యటన**

**లికియో కార్స్,లొట్టే గ్రూప్ ప్రతినిధులను పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాలని కోరిన మంత్రులు**

**లిసీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలకు గమ్యస్థానంగా ఏపీ ఉందన్న మంత్రులు**

**లిస్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను చేతల్లో చూపిస్తున్నామని వెల్లడి**





**దక్షిణ కొరియా/సియోల్..** విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగట్ బిజినెస్ ను చేతల్లో చూపిస్తున్నామన్నారు మంత్రులు నారాయణ,బీసీ జనార్ధన్ రెడ్డి.సమర్ధ నాయకత్వంతో కేవలం 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని తెలిపారు..అందుకే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామన్నారు...నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ కు రావాల్సిందిగా దక్షిణ కొరియా ఇన్వెస్టర్స్ ను ఆహ్వానిస్తున్నారు..మూడు రోజులుగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో పర్యటిస్తున్న మంత్రులు...
.ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# ఇంత నిర్లక్ష్యమా!

తమిళనాడు రాష్ట్రం కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికొదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ, తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు కరూర్ నగరంలోని వేలుసామిపురంలో సభ జరిపేందుకు పోలీసుల నుంచి అనుమతి తీసుకున్న నిర్వాహకులు%ౌ% మధ్యాహ్నం 12 గంటలకు, 12.30 గంటలకు సభ ప్రారంభమైపోతుందంటూ సోషల్ మీడియాలో ఊదరగొట్టారు. ఉదయం 9 గంటల నుంచే అక్కడికి చేరుకున్న అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. విజయ్ కాన్వారు సభా ప్రాంతంలోకి వచ్చేందుకు అభిమానులను చెదరగొట్టాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్%ౌ% బాధిత కుటుంబాలను పరామర్శించకుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా%ౌ% అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదీ, ప్రభుత్వాలదీ. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.




## ప్రపంచాన్ని కలవరపెడుతున్న ఆహార వృథా..

ప్రకారం, 2022 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా రిటైల్, ఫుడ్ సర్వీస్, గృహ రంగాల్లో కలిపి ఏకంగా 105 కోట్ల టన్నుల ఆహారం వృథా అయింది. వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో ఇది దాదాపు 19 శాతమని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతుంటే, ప్రతి సంవత్సరం ఒక ట్రిలియన్ డాలర్ల విలువైన ఆహారం చెత్తపాలు కావడం గమనార్హం. దేశాలవారీగా చూస్తే, చైనాలో ఏటా 10.87 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతుండగా, భారత్‌లో ఈ సంఖ్య 7.81 కోట్ల టన్నులుగా నమోదైంది. అమెరికాలో 2.47 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతున్నట్లు నివేదిక తెలిపింది. అయితే, కేవలం జనాభాను బట్టి కాకుండా, తలసరి ఆహార వృథాను పరిశీలించినప్పుడు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. అమెరికాలో ప్రతి వ్యక్తి సగటున ఏడాదికి 73 కిలోల ఆహారాన్ని పారవేస్తుంటే, భారత్‌లో ఈ సంఖ్య 55 కిలోలుగా ఉంది. ఈ ఆహార వృథా కేవలం ఆకలి సమస్యకే కాకుండా, పర్యావరణానికి కూడా పెను ముప్పుగా పరిణమిస్తోందని నివేదిక హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా వెలువడుతున్న గ్రీన్‌హౌస్ వాయువులలో 8 నుంచి 10 శాతం ఈ ఆహార వృథా కారణంగానే విడుదల అవుతున్నాయని పేర్కొంది. అంతేకాకుండా, ప్రపంచ వ్యవసాయ భూమిలో దాదాపు 30 శాతం వృథా అవుతున్న ఆహారాన్ని పండించడానికే ఉపయోగపడుతోందని వివరించింది. ఈ సమస్య అన్ని ఆదాయ వర్గాల దేశాల్లోనూ తీవ్రంగానే ఉందని, దీనిని అరికట్టేందుకు తక్షణ చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది.

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్...

ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.

**హమాస్‌కు ట్రంప్, నెతన్యాహు హెచ్చరిక**

ఈ ప్రణాళికను హమాస్ అంగీకరిస్తే యుద్ధం ముగిసి, బందీలు విడుదలవుతారని ట్రంప్ తెలిపారు. "హమాస్ ఈ ఒప్పందాన్ని చేసుకోవాలని కోరుకుంటున్నట్లు నాకు సమాచారం ఉంది" అని ఆయన అన్నారు. అయితే, ఈ ప్రతిపాదనను హమాస్ తిరస్కరిస్తే, వారిని అంతం చేసేందుకు ఇజ్రాయెల్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇదే విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా పునరుద్ఘాటించారు. తమ యుద్ధ లక్ష్యాలను సాధించేలా ఈ ప్లాన్ ఉందని, హమాస్ ఒప్పుకోకపోతే పని పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

**ట్రంప్ ప్రతిపాదించిన ప్రణాళికలోని అంశాలివే..**

ట్రంప్ ప్రతిపాదించిన ఈ ప్లాన్ ప్రకారం, గాజాలో తాత్కాలికంగా ఒక టెక్నోక్రాట్ ప్రభుత్వం ఏర్పడుతుంది. హమాస్ ఒప్పందానికి అంగీకరిస్తే 72 గంటల్లోగా బందీలందరినీ విడుదల చేయాలి. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు ట్రంప్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ వంటి సభ్యులతో 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటవుతుంది. శాంతికి కట్టుబడిన హమాస్ సభ్యులకు క్షమాభిక్ష లభిస్తుంది, మిగిలిన వారికి ఇతర దేశాలకు వెళ్లేందుకు అవకాశం కల్పిస్తారు. ప్రాంతీయ, అంతర్జాతీయ దళాలు గాజాలో భద్రతను పర్యవేక్షిస్తాయి.

## ముగిసిన నైరుతి సీజన్

గుంటూరు జిల్లాలో ఏకంగా 43.4 శాతం, కర్నూలులో 37.9 శాతం అధిక వర్షపాతం రికార్డయింది. వీటితో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వానలు పడ్డాయి. అయితే, ఇందుకు పూర్తి భిన్నంగా కోనసీమ, ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కోనసీమ జిల్లాలో 30.4 శాతం, పశ్చిమ గోదావరిలో 23.9 శాతం, తూర్పు గోదావరిలో 22.2 శాతం, నెల్లూరులో 20.6 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని మిగిలిన 16 జిల్లాల్లో సాధారణ వర్షపాతం కురిసింది. కోస్తా జిల్లాలతో పోలిస్తే రాయలసీమలోని అనేక మండలాల్లో ఈసారి మెరుగైన వర్షాలు పడటం గమనార్హం. సీజన్ తొలి రెండు నెలలైన జూన్, జులైలో వర్షాలు ముఖం చాటేయడంతో ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడింది. సుమారు 25 శాతం లోటుతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పుంజుకున్న వర్షాలతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. మరోవైపు, కర్నూలు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు వంటి జిల్లాల్లో కురిసిన కుండపోత వానలతో వరదలు సంభవించాయి. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రధాన జలాశయాలు నిండుకుండలా మారాయి. నైరుతి సీజన్ అధికారికంగా ముగిసినప్పటికీ, రాష్ట్రంలో వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## మాకు ట్రాక్ రికార్డు ఉంది..

వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్ ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రొడక్ట్ పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పీ4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం" అని సీఎం చెప్పారు. 2026 జనవరి నాటికి ఏపీ రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. పనిచేసే యువత భారత్ కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే...అందులో ఏపీలోనే 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఏపీ సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.

**ఇదే మాకున్న బలం!**

తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఏపీ కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఏపీలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఓసారి ఏపీని సందర్శించిన తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్ ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా- గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరి ఆదాయం కలిగిన వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ సహా వివిధ దేశాల రాయబారులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

## ప్రభుత్వ పనులను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

జనాభాలో 13 శాతం మందికి తమ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పెన్షన్ల కోసం ఏటా కేవలం రూ.5,500 కోట్లు ఖర్చు చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రూ.33 వేల కోట్లకు పైగా పంపిణీ చేస్తోందని పోల్చి చెప్పారు. ఈ తేడాను ప్రజలు గమనించేలా చేయాలన్నారు. "సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పి, వారు ఈ పథకాలను ఓన్ చేసుకునేలా చూడాలి. పార్టీ నేతలు, కార్యకర్తల వ్యవహార శైలి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి," అని చంద్రబాబు స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు అందించే పథకం వంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ వైపు నిలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, కూటమికి లభించిన అద్భుత విజయాన్ని నిలబెట్టుకుంటూ పార్టీలను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు.

## ఎయిర్ బస్ ను ఏపీకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేశ్




సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్... ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. ఏపీలో ఎయిర్ బస్ సంస్థకు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయని లోకేశ్ వెల్లడించారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్ పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వారికి భరోసా ఇచ్చారు. వేగవంతమైన అనుమతులతో సహా అన్ని సదుపాయాలను సింగిల్ విండో ద్వారా అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్ బస్ కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని మంత్రి నారా లోకేశ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా హాజరయ్యారు.

## ఏపీకి రండి పెట్టుబడులు పెట్టండి...

అవకాశాలు,ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అక్కడి పారిశ్రామిక వేత్తలకు వివరిస్తున్నారు... మంగళవారం ఉదయం సియోల్ లో కియా కార్ల పరిశ్రమ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మంత్రులు,ఇఆండియన్ ఎంబసీ,ఏపీ అధికారులకు కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు...కియా సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ ప్లానింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్,గ్లోబల్ ఆపరేషన్స్ డివిజన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఇప్పటికే అనంతపురంలో కియా యూనిట్ నుంచి కార్ల ఉత్పత్తిలో ముందంజలో ఉంది..గ్లోబల్ మార్కెట్ లో కియా కార్ల అమ్మకాలు,కియా యూనిట్ ల విస్తరణ పై చర్చ మంత్రులు,కంపెనీ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది..ఏపీలో కియా యూనిట్ కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం,ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు..సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు...విశాఖలో నవంబర్ లో జరిగే పెట్టుబడిదారులకు హాజరుకావాలని ఆహ్వానించారు. మధ్యాహ్నం సియోల్ లో లొట్టే(Lotte)సంస్థ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు.లొట్టే కార్పొరేషన్ కార్పొరేట్ డెవలప్ మెంట్ టీమ్ హెడ్,మేనేజర్,గ్లోబల్ స్ట్రాటజీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తో పాటు ఇతర ప్రతినిధులతో మంత్రులు,అధికారులు సమావేశమయ్యారు.ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్,ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టిన లొట్టే (Lotte) గ్రూప్ ను.. ఏపీకి ఆహ్వానించారు...ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికోసం ఎలాంటి ఆలస్యం లేకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు,ప్రత్యేకంగా అధికారుల కమిటీతో వందరోజుల్లో పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్న విధానాన్ని లొట్టే కార్పొరేషన్ ప్రతినిధులకు వివరించారు.సుస్థిరమైన నాయకత్వంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని,విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. సియోల్ పర్యటనలో మంత్రులతో పాటు దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్నిషి కాంత్ సింగ్,ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో పాటు పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు,ఆర్థిక

# చెన్నైలో కలకలం...

## 9 విదేశీ రాయబార కార్యాలయాలకు బాంబు బెదిరింపులు

- ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపిన ఆగంతుకులు
- బెదిరింపు మెయిల్స్‌లో సెంథిల్ బాలాజీ పేరు ప్రస్తావన
- అప్రమత్తమైన పోలీసులు.. కాన్సులేట్లలో ముమ్మర తనిఖీలు
- రాయబార కార్యాలయాల వద్ద భారీగా భద్రతా బలగాల మోహరింపు



చెన్నై మహానగరంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా తొమ్మిది విదేశీ రాయబార కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనతో తమిళనాడు పోలీసు విభాగం, భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. మంగళవారం నాడు తేనాంపేటలోని అమెరికా కాన్సులేట్‌తో పాటు బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, శ్రీలంక వంటి మరో ఎనిమిది దేశాల ఎంబసీలకు ఆగంతకుల నుంచి ఈమెయిల్స్ అందాయి. ఆయా ఎంబసీ కార్యాలయాల్లో బాంబులు పెట్టామంటూ వచ్చిన ఈ హెచ్చరికలతో భద్రతా బలగాలు తక్షణమే రంగంలోకి దిగాయి. పది వేర్వేరు ఈమెయిల్ ఐడీల నుంచి డీజీపీ కార్యాలయానికి ఈ బెదిరింపు సందేశాలు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మెయిల్స్‌లో డీఎంకే మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పేరును, కరూరు తొక్కిసలాట ఘటనను ప్రస్తావించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. హెచ్చరికల నేపథ్యంలో, చెన్నై పోలీసులు నగరంలోని అన్ని కాన్సులేట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ప్రతి అంగుళం క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎంబసీల పరిసరాల్లో భద్రతా బలగాలను భారీగా మోహరించి, ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదని, అయితే దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఇదే తరహాలో ముంబయి-ఢిల్లీ ఇండిగో విమానానికి కూడా బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఈ వరుస ఘటనల వెనుక ఉన్న వారిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారణ జరుపుతున్నారు.

### రేపు బంగాళాఖాతంలో

# అల్పపీడనం...

## ఏపీకి మరోసారి వాతావరణ హెచ్చరిక

### మధ్య బంగాళాఖాతంలో రేపు అల్పపీడనం ఏర్పడే అవకాశం

**ఎల్లుండికల్లా వాయుగుండంగా బలపడనున్న వ్యవస్థ**

**శుక్రవారం ఉత్తరాంధ్ర-ఒడిశా మధ్య తీరం దాటే సూచన**

**ఉత్తర కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా**

**శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరిక**

**అమరావతి, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వాతావరణ శాఖ మరోసారి వర్ష సూచన జారీ చేసింది. బంగాళాఖాతంలో వాయవ్య దిశగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రేపు (అక్టోబర్ 1) మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. ఈ అల్పపీడనం మరింత బలపడి ఎల్లుండి (అక్టోబర్ 2) నాటికి పశ్చిమమధ్య, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వాయుగుండం శుక్రవారం (అక్టోబర్ 3) ఉదయానికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలోని శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాలతో పాటు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని అధికారులు వివరించారు. ప్రస్తుతం ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను ఆనుకుని పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఓ వాయువ్య వ్యవస్థ కేంద్రీకృతమై ఉందని, దీని ప్రభావంతోనే ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని భువనేశ్వర్ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త సంజీవ్ ద్వివేది తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉన్నందున, శనివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

### కళ మనుషుల్ని కలపాలనే విశాల దృక్పథంతో

# 'కాంతారా ఛాప్టర్ -1' టికెట్ ధరలు పెంపు

- తెలుగు సినిమాలకు కర్ణాటకలో ఆటంకాలు కల్పిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అభ్యంతరాలు
- అక్కడి పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఇబ్బందిపెట్టడం భావ్యం కాదు... పెద్ద మనసుతో ముందుకు వెళ్లాలని స్పష్టం చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్

**అమరావతి, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కళ అనేది మనసుల్ని హత్తుకొని మనుషుల్ని కలిపేది... అంతేగానీ భాష, ప్రాంతాల పేరుతో విడదీసి మనుషుల్ని దూరం చేసేది కాదు. సినిమా అనేది భిన్న కళల సమాహారం. అందుకే పర భాషా చిత్రం అనే పేరుతో మన రాష్ట్రంలో వేరుగా చూడాల్సిన అవసరం లేదనే విశాల దృక్పథాన్ని 'కాంతారా ఛాప్టర్ %-% 1' విషయంలో కనపరిచింది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. రిషబ్ శెట్టి కథానాయకుడిగా నటించి దర్శకత్వం వహించిన ఈ చిత్రం టికెట్ ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. తెలుగు సినిమాలకు కర్ణాటకలో ఆటంకాలు కల్పిస్తున్నారని, ఈ తరుణంలో అక్కడి చిత్రాలకు ఇక్కడ టికెట్ ధరలు పెంచడంపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అభ్యంతరాలు వచ్చాయి. అక్కడి పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఇబ్బందిపెట్టడం భావ్యం కాదు... పెద్ద మనసుతో ముందుకు వెళ్లాలని స్పష్టం చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు సినిమాటోగ్రఫీ, హోమ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. ఈ క్రమంలో 'కాంతారా ఛాప్టర్ -1' టికెట్ ధరలు పెంపు నిర్ణయం జరిగింది.

లికర్ణాటకలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి: తెలుగు సినీ వర్గాలు

ఈ సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలుగు సినిమా పరిశ్రమ వర్గాల నుంచి కొన్ని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. తెలుగు సినిమాను కర్ణాటక రాష్ట్రంలో విడుదల సందర్భంలో పలు ఆటంకాలు ఎదురవుతున్నాయని, మన చిత్రాలకు టికెట్ ధరల పెంపు విషయంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండటంలేదని పేర్కొన్నారు. అదే విధంగా తెలుగు సినిమా ఉద్దేశంతో సినిమా పోస్టర్లు, బ్యానర్లు కూడా తొలగించే చర్యలకు కొందరు దిగుతున్నా కన్నడ సినీ పరిశ్రమ నుంచి స్పందన రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఎన్.టి.ఆర్., రామ్ చరణ్ నటించిన 'ఆర్.ఆర్.ఆర్.' సినిమా విషయంలో కూడా అక్కడ తరతమ బేధాలు చూపిన విషయాన్ని ప్రస్తావిస్తూ గేమ్ ఛేంజర్, హరిహర వీరమల్లు, తాజాగా 'ఓ.జి.' విషయంలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రస్తావించారు. అక్కడ తెలుగు సినిమాకు టికెట్ ధరల విషయంలో హైకోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. 'కాంతారా ఛాప్టర్ %-% 1' తోపాటు కన్నడ చిత్రాలకు టికెట్ ధర పెంపుపై ముందుకు వెళ్ళే విషయంలో పునరాలోచన చేయాలని కోరారు.

**మంచి మనసుతో... జాతీయ భావనలతో ఆలోచన చేయాలి**

విషయం గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ గారితో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, సంబంధిత శాఖ అధికారులు చర్చించారు. ఈ అంశంపై శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పందిస్తూ "కర్ణాటకలో పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అక్కడి చిత్రాలకు ఇక్కడ ప్రోత్సాహం ఇవ్వడం ఆపవద్దు. కళ అనేది మనసుల్ని కలపాలి... విడదీయకూడదు అనేది వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుందాము. మంచి మనసుతో, జాతీయ భావనలతో ఆలోచనలు చేయాలి. కన్నడ కంఠీరవ డా.రాజ్ కుమార్ గారి కాలం నుంచి ఇప్పటి కిచ్చా సుదీప్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, రిషబ్ శెట్టి వరకూ అందరినీ తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. సోదరభావంతో ఉన్నాము. మన సినిమాకు వ్యాపారపరంగా ఎదురవుతున్న ఇబ్బందుల్ని రెండు భాషల ఫిల్మ్ ఛాంబర్స్ కూర్చొని మాట్లాడుకోవాలి. అప్పుడు ప్రభుత్వపరంగా మనమూ మాట్లాడదాము. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను. కర్ణాటకలో ఎదురైన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని కాంతారా ఛాప్టర్ 1 కి ఆటంకాలు కల్పించవద్దు" అన్నారు.

# ఆందోళన విరమించి వెంటనే విధుల్లో చేరాలి

**పీహెచ్సీలకు డీఎంఈ, డిఎస్ హెచ్ వైద్యులు - రోగులకు యధావిధిగా సేవలు**

**ఖాళీలు లేనందున - సమ్మె నిర్ణయాన్ని విరమించుకోవాలి**

**పీహెచ్సీ వైద్యులకు ప్రభుత్వం విజ్ఞప్తి**


**అమరావతి, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు పీజీ ఇన్-సర్వీస్ కోటా వ్యవహారంలో ఆందోళనలు చేస్తున్నందున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. సామాజిక, ప్రాంతీయ, జిల్లా (డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్), బోధనాసుపత్రు (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)ల్లో పనిచేసే ఎంబీబీఎస్ వైద్యులను పీహెచ్సీలకు పంపాలని నిర్ణయించింది. బోధనాసుపత్రుల్లో పీజీ విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్లు, ఎంబీబీఎస్ ట్యూటర్లు 1,014 మంది ఉన్నారు. అలాగే సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో పనిచేసే వారిలో ఎంబీబీఎస్ వైద్యులు 1,017 మంది ఉన్నారు. వీరిని మ్యాపింగ్ చేసి, ఎంపికచేసిన పీహెచ్సీలకు మంగళవారం నుంచి పంపేలా సోమవారం రాత్రి ఆదేశాలు వెలువడ్డాయి. దీనివల్ల రోగులకు యథావిధిగా సేవలు అందనున్నాయి.

సహేతుకంగా లేదు: వీరపాండియన్, కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పీహెచ్సీ వైద్యులు ఆందోళనలు చేస్తుండడం సమంజసం కాదు. బోధనాసుపత్రులు, సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో భవిష్యత్తులో అయ్యే ఖాళీలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇన్సర్వీస్ కోటా సీట్లు ఖరారుచేసింది. ఇటీవల విడుదలచేసిన జీఓ ద్వారా 15% క్లినికల్ (7 స్పెషాల్టీలు), 30% సీట్లను నాన్ క్లినికల్ కేటగిరిలో ప్రభుత్వం కేటాయించింది. రానున్న మూడు సంవత్సరాల్లో సుమారు వెయ్యి మంది ఇన్-సర్వీస్ కోటా పీజీలు విధుల్లో చేరతారు. ఈ ఏడాది నవంబరు నుంచి దశల వారీగా వీరు విధుల్లోనికి వస్తారు. దీనివల్ల 2027లో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అసుపత్రుల్లో, 2028 నుంచి బోధనాసుపత్ర ల్లో ఖాళీలు ఉండవు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని ఇన్-సర్వీస్ కోటా సీట్లు పెంచాలని కోరడంపై పునఃపరిశీలన చేయాలని కోరుతున్నా. రోగులను ఇబ్బందికి గురిచేసేలా పీహెచ్సీ వైద్యులు దూరంగా ఉండడం తగదు. ఆందోళనలు విరమించి, వెంటనే విధులో చేరాలని ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేస్తున్నా సెలవులు లేవు పీహెచ్సీల్లో పనిచేసే ఇతర సిబ్బంది సెలవులు పెట్టొద్దని, సిహెచ్ ఓలు హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల్లోనే ఉండాలని స్పష్టంచేస్తూ వైద్య ఆరోగ్య శాఖ సోమవారం రాత్రి ఆదేశాలు పంపింది. అత్యవసర కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వెల్లడించింది. 108 అంబులెన్సుల సిబ్బంది స్థానిక ఆసుపత్రుల వారితో సమన్వయం చేసుకోవాలని పేర్కొంది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి, ఇతర అధికారులతో సోమవారం రాత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# ఆడపిల్లల జోలికొస్తే తాట తీస్తా

## సీపీ సజ్జనార్ మాస్ వార్నింగ్



దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్, కల్తీ ఆహారం, ట్రాఫిక్ సమస్యలు, మహిళల పై అఘాయిత్యాలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "హైదరాబాద్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్ దీనిపై ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ సరఫరాదారుల పై కఠిన చర్యలు తీసుకుంటాం అని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తామని, అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ నేరాల పై ప్రత్యేక దృష్టి నగరంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. కేటుగాళ్లు ఎక్కువగా వృద్ధులను టార్గెట్ చేసి మోసం చేస్తున్నారని, వీటిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరుతో వచ్చే కాల్స్, డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్, అరుదైన వ్యాధులకు ఔషధాలు అంటూ చేసే మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆన్‌లైన్ మోసాలు చేసేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. కల్తీ, బెట్టింగ్‌పై ఉక్కుపాదం కల్తీ ఆహారం పై ప్రత్యేక దృష్టి పెడతామని, ఇందుకోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత చెడిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్ చేయవద్దని వీఐపీలను ఆయన కోరారు. ట్రాఫిక్, మహిళా భద్రత పై హెచ్చరిక నగరంలో ఏటా లక్షల్లో కొత్త వాహనాలు పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిందని సీపీ అంగీకరించారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం తాగి రోడ్లపైకి వాహనాలతో వస్తే వదిలేది లేదు. అలాంటివారిని రోడ్ టెర్రరిస్టులుగా భావిస్తాం అని సీపీ తీవ్రంగా హెచ్చరించారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళల జోలికి వస్తే సీరియస్‌గా తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు.

# వాట్సాప్‌కు పోటీగా అరట్టై...

## 185 రెట్లు పెరిగిన డౌన్ లోడ్లు

- అరట్టై యాప్‌కు అనూహ్యంగా పెరిగిన ఆదరణ
- వాట్సాప్‌లా కాకుండా యూపీఐ తరహాలో ఓపెన్ నెట్‌వర్క్‌గా అభివృద్ధి
- వారం రోజుల్లోనే 185 రెట్లు పెరిగిన డౌన్‌లోడ్లు
- మాది క్లోజ్డ్ సిస్టమ్ కాదంటున్న జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు
- యూజర్ల డేటా పూర్తిగా భారత్‌లోనే భద్రం అని స్పష్టత
- ప్రభుత్వ ప్రతినిధుల ప్రస్తావనతో ఒక్కసారిగా పెరిగిన డౌన్‌లోడ్లు



ప్రముఖ టెక్ సంస్థ జోహో కార్పొరేషన్‌కు చెందిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అరట్టై' అనూహ్యమైన ఆదరణతో దూసుకెళుతోంది. ఈ యాప్‌ను వాట్సాప్‌లాంటి క్లోజ్డ్ నెట్‌వర్క్‌గా కాకుండా, యూపీఐ, ఈమెయిల్ తరహాలో స్వేచ్ఛాయుత (ఓపెన్) ప్లాట్‌ఫామ్‌గా తీర్చిదిద్దుతామని సంస్థ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ వెంబు మంగళవారం స్పష్టం చేశారు. సెప్టెంబర్ 21 నుంచి 27 మధ్య వారం రోజుల్లోనే అరట్టై యాప్ డౌన్‌లోడ్లు ఏకంగా 185 రెట్లు పెరిగాయని సెన్సార్ టవర్ డేటా వెల్లడించింది. ఇదే సమయంలో రోజువారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 40 రెట్లు పెరిగింది. ప్రభుత్వ ప్రతినిధులు ఈ యాప్ గురించి ప్రస్తావించిన తర్వాతే డౌన్‌లోడ్లు ఒక్కసారిగా పెరిగాయని తెలుస్తోంది. గతంలో రోజుకు 300గా ఉన్న డౌన్‌లోడ్లు, సెప్టెంబర్ 25 నుంచి సగటున లక్షకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీధర్ వెంబు మాట్లాడుతూ, "మాకు గుత్తాధిపత్యం (మోనోపలీ) సాధించాలనే ఆలోచన లేదు. యూపీఐని నేను ఎంతగానో అభిమానిస్తాను, దాని రూపకర్తల పనితీరును గౌరవిస్తాను. ఈమెయిల్, యూపీఐ మాదిరిగానే అరట్టై కూడా సురక్షితమైన, స్వేచ్ఛాయుత వేదికగా ఉండాలన్నదే మా లక్ష్యం" అని వివరించారు. అరట్టై సహా తమ ఉత్పత్తులన్నీ భారత్‌లోనే తయారయ్యాయని శ్రీధర్ వెంబు స్పష్టం చేశారు. యూజర్ల డేటాను పూర్తిగా దేశంలోని ముంబై, ఢిల్లీ, చెన్నైలలోని డేటా సెంటర్లలోనే భద్రపరుస్తున్నామని, ఒడిశాలో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తాము అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) లేదా గూగుల్ క్లౌడ్ వంటి పబ్లిక్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించడం లేదని, సొంత హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌పైనే ఆధారపడతామని ఆయన తేల్చిచెప్పారు. ఆకస్మికంగా పెరిగిన యూజర్ల వల్ల సాంకేతిక సవాళ్లు ఎదురయ్యాయని కంపెనీ పేర్కొంది. కేవలం మూడు రోజుల్లోనే రోజువారీ రిజిస్ట్రేషన్లు 3,000 నుంచి 3.5 లక్షలకు చేరడంతో, అత్యవసరంగా మౌలిక సదుపాయాలను పెంచాల్సి వచ్చిందని వెంబు తెలిపారు. 2021లో ప్రారంభమైన అరట్టై యాప్‌లో ఇప్పటికే వాయిస్, వీడియో కాల్స్‌కు ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సౌకర్యం ఉంది. త్వరలో మెసేజ్‌లకు కూడా ఈ భద్రతను అందిస్తామని కంపెనీ తెలిపింది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# పైపైకి అంటున్న బంగారం వెండి ధరలు

- కొత్త గరిష్ఠాలతో రికార్డులు బద్దలు కొట్టిన పసిడి, వెండి ధరలు..
- దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలకు కొత్త రెక్కలు
- ఒక్కరోజే కిలో వెండిపై రూ.7,000, బంగారంపై రూ.1,500 పెరుగుదల
- ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1.5 లక్షలు, బంగారం రూ.1,19,500
- ఈ ఏడాది పెట్టుబడిదారులకు 50 శాతానికి పైగా లాభాలు పంచిన బులియన్
- తెలుగు రాష్ట్రాల్లోనూ భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు



బులియన్ మార్కెట్‌లో ధరల మోత మోగుతోంది. బంగారం, వెండి ధరలు సోమవారం సరికొత్త రికార్డులు సృష్టించి, ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయికి చేరాయి. దేశీయ మార్కెట్‌లో ఈ పెరుగుదల అనూహ్యంగా ఉండటంతో పెట్టుబడిదారులు సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా వెండి ధరలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ పెరుగుదల నమోదైంది. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో సోమవారం ఒక్కరోజే కిలో వెండి ధరపై ఏకంగా రూ.7,000 పెరిగి రూ.1.5 లక్షల మైలురాయిని తాకింది. గత వారం రోజుల్లోనే కిలో వెండిపై రూ.19,051 పెరగడం గమనార్హం. మరోవైపు, 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,500 పెరిగి రూ.1,19,500 వద్ద స్థిరపడింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం, వెండి పెట్టుబడిదారులకు లాభాల పంట పండించాయి. గత ఏడాది డిసెంబర్ 31 నాటి ధరలతో పోలిస్తే, 10 గ్రాముల బంగారంపై ఇప్పటివరకు రూ.40,550 (51.36 శాతం) లాభం రాగా, కిలో వెండిపై రూ.60,300 (67.22 శాతం) రాబడి వచ్చింది. ఇదే సమయంలో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీలు ఎలాంటి లాభాలు ఇవ్వకపోవడంతో, పెట్టుబడిదారుల దృష్టి బులియన్ మార్కెట్‌పై కేంద్రీకృతమైంది.

**తెలుగు రాష్ట్రాల్లోనూ అదే జోరు**

ఈ ధరల పెరుగుదల ప్రభావం తెలుగు రాష్ట్రాల్లోనూ స్పష్టంగా కనిపించింది. సోమవారం హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,16,400 పలకగా, కిలో వెండి ఏకంగా రూ.1.59 లక్షల వద్ద ట్రేడ్ అయింది. గత వారం ప్రొద్దుటూరులో బంగారం రూ.1.19 లక్షలు, విశాఖలో వెండి రూ.1.59 లక్షల రికార్డు స్థాయికి చేరిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు ఇదే జోరును కొనసాగిస్తున్నాయి. మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజ్‌లో (ఎంసీఎక్స్) అక్టోబర్, డిసెంబర్ కాంట్రాక్టులు భారీ లాభాలతో ట్రేడ్ అవుతూ కొత్త రికార్డులను నమోదు చేశాయి.

# వెనుకబడిన ప్రాంతాలకు.. ఆ నిధులే కీలకం...

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించాలని వినతి
- రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిధులు అత్యవసరం అని వెల్లడి
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

అమరావతి సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు



కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.





# వ్యవసాయ యంత్ర సామాగ్రిపై జిఎస్టీ తగ్గింపు ప్రచారం

భీమవరం సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వ్యవసాయ యంత్ర సామాగ్రిపై జిఎస్టి తగ్గింపు ప్రచారంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ట్రాక్టర్ పై ఎక్కించుకొని స్వయంగా ట్రాక్టర్ ను నడిపిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతా మహాలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# టీమిండియా పోరాట స్ఫూర్తి అమోఘం

## కప్పు మనదే పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆసియా కప్ ఫైనల్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై టీమిండియా అద్భుత విజయం సాధించిందని, ఈ చారిత్రక గెలుపుతో క్రీడాభిమానులు దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ మెగా ఫ్యాన్స్ అధ్వర్యంలో మంగళవారం కప్పు మనదే పోస్టర్ ను ఆవిష్కరించారు. టీమిండియా పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం ప్రదర్శించిందని, ఒక్క ఓటమి కూడా లేకుండా ఛాంపియన్లుగా నిలిచిందన్నారు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మకు అభినందనలని, ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణమని అన్నారు. అదే విధంగా పెద అమిరంలోని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు క్యాంప్ కార్యాలయంలో కప్పు మనదే పోస్టర్ ను డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆవిష్కరించి మాట్లాడారు. ఆసియా కప్ ఫైనల్ లో పాకిస్థాన్ పై భారత్ జట్టు సాధించిన విజయం క్రీడా చరిత్రలో ఒక మలుపు తిప్పిన ఘట్టంగా నిలిచిందన్నారు. భారత జట్టు ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తి దేశవ్యాప్తంగా ప్రజలను ఆహ్లాదపరిచిందన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి గుండా జయప్రకాష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము, కొప్పినిడి బాబీ, కొప్పినిడి శ్రీనివాస్, పళ్ళ ఏసుబాబు, యాస అనిల్, కొట్టు నాగేశ్వరరావు, యడవల్లి రాంబాబు, ఇందుకూరి శివాజీ వర్మ, అల్లు శ్రీనివాస్, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి : కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ

భీమవరం సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మంగళవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, పౌరసరఫరాలు తదితర శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని వాటి ఫలాలు ప్రజలకు చేరాలంటే అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన కింద బ్యాంకులు లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేసి పేద వర్గాల ఆర్థిక పురోగతికి చేయూతనివ్వాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారి జిల్లాలో చేపట్టిన జల జీవన్ మిషన్ పనుల గురించి వివరిస్తూ జిల్లాలో జెజెఎం క్రింద రూ.1,735 కోట్ల అంచనా వ్యయంతో 1,489 పనులకు మంజూరు చేయడం జరిగింది అన్నారు. వీటిలో రూ.1,400 కోట్లను వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, దీనికి అవసరమైన స్థల సేకరణను విజ్జేశ్వరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జెజెఎం క్రింద రూ.100.83 కోట్లు ఖర్చు చేసి 877 పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ జెజెఎం పనులు మంజూరు కాలేదో వివరాలను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి నాబార్డ్, సిఆర్ఎఫ్, సి ఆర్ ఐ ఎఫ్ పనులు ప్రగతి గురించి సంబంధిత అధికారులను కేంద్రమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో భీమవరం శాసనసభ్యులు మాట్లాడుతూ భీమవరం యనమదుర్రు డ్రైన్ పై అసంపూర్తి నిర్మాణంలో ఉన్న మూడు వంతులకు అప్రోచ్ రోడ్డులతో పూర్తి చేయవలసి ఉందని దీనికి అంచనావేయంగా రూ.36 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగింది తెలిపారు. తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాసనసభ్యులు మాట్లాడుతూ రోడ్లు గుంతలు పూడ్చడంతో ప్రయోజనం లేదని, మందపాటి సింగిల్ లేయర్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలు తీరును డిఎంహెచ్ఓ సమావేశంలో వివరించారు. వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని రైతులు కోరిన విధంగా యూరియా సరఫరా చేయడం జరిగిందని, జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్లు వినియోగంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలతో గుర్రపు డెక్క ద్వారా వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించి రైతులకు అమ్మకాలు చేపట్టడం జరిగిందని, ఈ కంపోస్ట్ కు అధిక పోషక విలువలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో రుజువైందని వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు వివరించారు. గృహ నిర్మాణాలపై జరిగిన చర్చలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు టిడ్కో గృహ నిర్మాణాలపై ప్రస్తావిస్తూ పది సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రాజెక్టు కారణంగా కొంతమందికి వయోపరిమితి దాటిపోవడంతో లోన్లు మంజూరు కావడం లేదని, వారు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని కొంతమంది కోరుతున్నారని ఈ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టుతున్న ప్రచార ప్రక్రియను మంత్రికి వివరించారు. జీఎస్టీ సంస్కరణల అమలులో భాగంగా ధరల తగ్గుదలపై ప్రజలకు తెలియజేసేందుకు ఎగ్జిబిషన్స్, ర్యాలీలు, వర్క్ షాప్ లు సచివాలయ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత గత సమన్వయ కమిటీలు తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులు సమావేశానికి నివేదించారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టి....సూపర్ సేవింగ్స్ కరపత్రాన్ని కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జెసి టి .రాహుల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి, ఆర్డిఓ దాసిరాజు, డిపిఓ ఎం. రామనాథరెడ్డి, సిపిఓ కె. శ్రీనివాసరావు, డ్వామా పీ.డి డాక్టర్. కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ ఓ జి. గీతాబాయి, డి సి హెచ్ ఎస్ పి సూర్యనారాయణ, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఎల్ డి ఎం నాగేంద్రప్ర సాద్, ఆర్ అండ్ బి ఎస్. ఇ ఎ. శ్రీనివాస్, జిల్లా లేబర్ ఆఫీసర్ ఎ.లక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, ఏసుబాబు,టి.రామకుమార్, బి.విజయ సారథి, ఎం. అంజయ్య, జి.కృష్ణమోహన్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.






# వేధింపులకు గురైన వారికి న్యాయం చేసేందుకే వైయస్సార్సీపి డిజిటల్ బుక్

## -మాజీ డిప్యూటీ సీఎం కొట్టు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపుతో వేధింపులకు, అన్యాయాలకు గురైన వారికి న్యాయం చేసేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ ను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అన్యాయంగా, అక్రమంగా తప్పుడు కేసులు బనాయించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలను సైతం ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని విమర్శించారు. పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు సైతం కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అన్యాయాలు, అక్రమాలు, వేధింపులకు గురైన ఈ డిజిటల్ బుక్ లో ఫిర్యాదు నమోదు చేయవచ్చున్నారు. వీటన్నింటినీ నిక్షిప్తం చేసి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిన న్యాయం చేస్తుందన్నారు. ఏ పోలీసు అధికారి అయిన, ఏ ప్రభుత్వ శాఖ అధికారి అయిన అన్యాయంగా, అకారణంగా వేధింపులకు గురి చేస్తే వారు ఎక్కడ ఉన్నా పట్టుకుని తీసుకువచ్చి బాధితులకు తగిన న్యాయం చేయడం జరుగుతుందని తెలియజేశారు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 2.0లో భాగంగా ఈ డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఈ కూటమి ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్ ముందు లోకేష్ రెడ్ బుక్ ఎందుకు సరిపోదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పరిపాలనలో తాడేపల్లిగూడెం ప్రతిష్ట దిగజారిందని కొట్టు సత్యనారాయణ విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా కోడి పందాలు, పేకాట క్లబ్బులు, మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు, దాబాలలో ఏరులై పారుతున్న మద్యం, రేషన్ బియ్యం, ఇసుక, మట్టి అక్రమాలు, రౌడీయిజం, గూండాయిజంతో అవినీతి విశృఖలం అయ్యిందన్నారు. డెవలప్మెంట్ ఫండ్ పేరుతో భారీ ఎత్తున అవినీతి, లంచగొండితనం జరుగుతుందన్నారు. స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధిల పేరుతో కోట్లు రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. గతంలో రూరల్ మండలంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో దోచుకున్నారని, నేడు మ్యాజిక్ డ్రైన్లు పేరుతో దోచుకోవడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు రాలేదని గుండెలు బాదుకున్న కూటమి నాయకులు నేడు వారి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు పూర్తిగా విడుదల చేశారా అని ప్రశ్నించారు. గత 16 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, ఆ మొత్తాన్ని ఎక్కడ పెట్టారు అని నిలదీశారు. జీఎస్టీ తగ్గించామని సంబరాలు చేసుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గత 11 ఏళ్లలో జీఎస్టీ పేరుతో ప్రజల నుంచి 55 లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 15 వేల కోట్ల రూపాయల లిక్కర్ స్కామ్ జరిగిందని కొట్టు తీవ్రమైన ఆరోపణ చేశారు. ఈ ప్రభుత్వంలో అవినీతి లీగలైజ్డ్ అయిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ లకు కోతలు పెట్టి స్త్రీ నిధి ఊసే లేకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సంబంధించి ఐదు క్వార్టర్లకు చెందిన 4,200 కోట్ల రూపాయలు మొత్తాన్ని ఈ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెట్టిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే ఈ ప్రభుత్వంలో మంత్రులు సైతం అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. వాటిని పిపిపి పద్ధతిలో ప్రభుత్వంలోని పెద్దల అనుకూలురుకు కట్టపెట్టేందుకు కుట్ర జరుగుతుందని. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. పెంటపాడు మండలంలో తాను గెలిపించిన ఎంపీటీసీ సభ్యులను ప్రలోభాలకు గురిచేసి జనసేనలో చేర్చుకోవడం కాదని, వారి చేత రాజీనామాలు చేయించి తిరిగి గెలిపించి సత్తా నిరూపించుకోవాలని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ సవాల్ విసిరారు. అంతేకానీ వేరే పార్టీ మ్యాండేటు మీద గెలిచిన ఎంపీటీసీలను భయపెట్టి ప్రలోభాలకు గురిచేసి జనసేన లో చేర్చుకోవడం సమంజసం కాదని ఖండించారు. అవిశ్వాస తీర్మానంతో దొడ్డి దారిన దొంగ రాజకీయాలు చేయడం హుందాతనం అనిపించుకోదని ఎద్దేవాచేశారు. అనంతరం వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపి నాయకులు ముప్పిడి సంపత్ కుమార్, కొలుకులూరి ధర్మరాజు, జడ్డు హరిబాబు, రెడ్డి సూరిబాబు, బొద్దాని శ్రీనివాస్, సిర్రాపు శాంత కుమార్, కట్టా రంగబాబు, తాడేపల్లి మోషే, చామన సూర్యచంద్రరావు, వీరమల్లు సుబ్రహ్మణ్యం, కట్టా నాగరాజు, కొలుపూరి శివ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కోరుకొండ, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యానికి గురైన వారికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, సతీమణి బత్తుల వెంకటలక్ష్మి చేతులు మీదుగా పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. మంగళవారం కాపవరం గ్రామానికి చెందిన బయ్యే ప్రసాదరావుకు 50,227 రూపాయలు, జాజుల లక్ష్మి 56,310 రూపాయలు,జాజుల వీరలక్ష్మి 37,378 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బత్తుల వెంకటలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల రాము, జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, కర్రీ లక్ష్మీ సరోజ గణేష్, కట్టా సత్తిబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గాదేవిగా బలుసులమ్మ

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణ పుర దేవత బలుసులమ్మ మంగళవారం వన దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ నేతృత్వంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీరంగం రామాంజనేయులు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణాన్ని వణంగా తీర్చిదిద్దారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.




# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## -కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్30(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి మంగళ వారం ఒక ప్రకటనలో దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.స్వచ్ఛత హి సేవా, స్వచ్ఛ ఆంధ్రా %-% స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాల స్ఫూర్తితో, సంకల్ప దీక్షతో విజయ దశమి, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మన ఇంటి నుంచి అన్ని ప్రదేశాలలో స్వచ్ఛత పాటిస్తూ, సామాజిక సేవ ద్వారా విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకోవాలని, జిల్లా ను "సా సా కార్యక్రమం"లో అగ్రభాగాన నిలుపుదామని కోరారు. జిల్లా ప్రజలందరికీ , వారి కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు, ఆరోగ్యం మరియు సమృద్ధి కలగాలని, అన్నింటా విజయాలు చేకూరాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆకాంక్ష వ్యక్తం చేశారు.


# అక్టోబర్ 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు..



**జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 30:** అక్టోబర్ 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. మంగళవారం జంగారెడ్డిగూడెం లోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మూడేళ్లకు ఒకసారి అన్ని స్థాయిల్లో సంస్థాగతంగా రైతు సంఘం మహాసభలు జరుగుతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్ని పంటల సంఘంగా విశేష కృషి చేస్తోందన్నారు. ఇటీవల కాలంలో కోకో, ఆయిల్ పామ్, కొబ్బరి, వరి, మొక్కజొన్న, అపరాలు, పత్తి, వర్జీనియా పొగాకు తదితర పంటల రైతుల సమస్యలపై అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఫలితంగా అనేక రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. సాగునీరు, వ్యవసాయానికి కరెంట్, చింతలపూడి ఎత్తిపోతల పథకం వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు సమస్యలపై రైతు సంఘం తన వంతు కృషి చేసిందన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై పోరాడుతున్నామని చెప్పారు. మెట్ట ప్రాంతంలో ఉద్యాన పంటల సమస్యలపై రైతు సంఘం పనిచేస్తుందని చెప్పారు. రైతాంగ సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం కోసం జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలి.. గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలి.. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి గాలికి వదిలేయడం తగదన్నారు. భూములు కోల్పోతున్న రైతాంగానికి న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, కోర్స జలపాలు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ ఫలాలు అందరికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## -ఎంపీడీవో వెంకటేష్



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** జీఎస్టీ ఫలాలు అందరికీ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో ఎం.వెంకటేష్ తెలిపారు. మండలంలోని నవాబుపాలెంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0లో పన్నురెట్లు తగ్గింపుతో వినియోగదారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తగ్గిన వస్తువులపై ప్రజలను చైతన్యపరచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మద్దుకూరి ధనరాజు మాట్లాడుతూ ప్రభుత్వం దాదాపు 99 రకాల వస్తుసేవలపై పన్నును తగ్గించిందని, వ్యాపారులు ఆయా వస్తువులను తగ్గించిన ధరకే అమ్మాలని వివరించారు. జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్, స్పింకర్ల పరికరాలపై 12 శాతం ఉన్న జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం ఐదు శాతానికి తగ్గించగా, దానిలో మరో రెండున్నర శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. దుకాణాల్లో సరుకులు కొనుగోలు చేసేటప్పుడు ధరల తగ్గుదలపై వ్యాపారులను ఆరా తీసే సొమ్ములు చెల్లించాలని సూచించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏడాదికి రూ. 15 వేలు ఆదా అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో కోలాహలంగా "రాజా సాబ్" ట్రైలర్

## -దేవీప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు చేసిన అభిమానులు



**రాజమహేంద్రవరం,సెప్టెంబర్30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రభాస్ హీరోగా నటించిన 'ది రాజా సాబ్' మూవీ ట్రైలర్ దసరా కానుకగా విడుదల్కెంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ హారర్ ఫాంటసీ కామెడీలో డార్లింగ్ రెండు విభిన్న పాత్రల్లో ఆకట్టుకున్నారు. కామెడీ, రొమాన్స్, హారర్ అంశాలు ఉండేలా ట్రైలర్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాజమండ్రి స్వామి థియేటర్ వద్ద ప్రభాస్ ఫ్యాన్స్ సిటీ ప్రెసిడెంట్ వై దేవిప్రసాద్ ప్రభాస్ అభిమానులు కేక్ కట్ చేసి, బాణా సంచా పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' అని అన్నారు. ఇది డార్లింగ్ కెరీర్ ఫస్ట్ రొమాంటిక్ హారర్ ఫాంటసీ కామెడీ మూవీగా సినీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పటికే రిలీజ్కెన టీజర్, పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. సంక్రాంతికి రాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను దసరా కానుకగా విడుదల చేశారు ప్రభాస్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నిలిపిందన్నారు. "నీ బ్రెయిన్ నా కమాండ్స్ మాత్రమే ఫాలో అవుతుంది" అంటూ 'ది రాజా సాబ్' వరల్డ్ ఎలా ఉండబోతుందో 3 నిమిషాల 30 సెకండ్స్ ఉన్న ఈ ట్రైలర్ లో శాంపిల్ గా కళ్లకు కట్టినట్టు చూపించారని అన్నారు. చాపల విక్రమ్ మాట్లాడుతూ 'ది రాజా సాబ్' మూవీ... టీజర్ తర్వాత హైప్ తెచ్చుకుందన్నారు. తమ అభిమాన హీరో ప్రభాస్ ఈ మధ్య కాలంలో బెస్ట్ లుక్తో మెప్పిస్తున్నారని, రాజా సాబ్ సినిమాలో కూడా ఆకట్టుకునే రూపం, యాక్షన్తో వచ్చే ఏడాది మన ముందుకు వస్తున్నారన్నారు. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్తో రొమాంటిక్ సీన్స్, వీటీవీ గణేష్తో కామెడీ.. ఆఖర్లో ఘోస్ట్గా ప్రభాస్ రాయల్ ఎంట్రీ... అన్నీ కలగలపి 'ది రాజా సాబ్' మూవీపైన ఉన్న అంచనాలను డైరెక్టర్ మారుతి డబుల్, త్రిబుల్ చేసేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ప్రభాస్ అభిమానులు పవన్, మహేష్, శ్రీను, మధు, సత్తిబాబు, నాని, దుర్గ, చందు, ఫణింద్ర, సల్మాన్ జి తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమలో జరిగిన పేలుడు ఘటనపై తీవ్ర విషాదం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**టెక్కలి, సెప్టెంబర్ 30(తెలుగురాష్ట్రం విలేకరి):** కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస దగ్గర కిరాణా దుకాణంలో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దంపతులు శ్రీనివాసరావు (50), సీత (48) మృతి చెందడం పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు పొందిన యువకుడుకి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులను ఆదేశించారు. అతను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి విషాదకర ఘటనలు మరలా జరగకుండా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇళ్లలో మరియు దుకాణాల్లో పేలుడు పదార్థాలు లేదా ప్రమాదకర వస్తువులను నిల్వచేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయండి

## -జిల్లా కార్యదర్శి రామకృష్ణ విజ్ఞప్తి

**టీ. నర్సాపురం, సెప్టెంబర్30 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జిల్లా అభివృద్ధి వ్యవసాయ రంగాభివృద్ధితో ముడిపడి ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ అన్నారు. మంగళవారం టీ. నర్సాపురం మండలం ప్రజాసంఘాల కార్యాలయంలో బుద్ధుల గంగాభవాని అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు జోడెడ్లులాంటి వారని అన్నారు. వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో సంపద సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికుల శ్రమవల్లే సామాన్యుని నుండి దేశప్రధాని వరకూ ఐదువేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయని గుర్తు చేశారు. వారి సమస్యలపై నిరంతరం పని చేసే సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 32వ మహాసభలు అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో టి.నర్సాపురంలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, రాష్ట్ర, జాతీయ నాయకులు ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. మండలం రైతాంగ పోరాటాలు, భూమి, కూలి పోరాటాలకు నిలయమైందన్నారు. కాబట్టి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో మొట్టమొదటిసారి టీ. నర్సాపురంలో నిర్వహించడం ఇక్కడ ఉద్యమాలు పోవటాలకు మంచి ఉత్సాహం అందిస్తాయని తెలిపారు. భూ సమస్యపై వివిధ రూపాల్లో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వానికి చెందిన ఎర్రకాలువ మిగులు భూములు, మంగళ మెట్ట, అల్లూరి సీతారామరాజు నగర్ ఇండ్లస్థలాల సమస్యలపై, అసైన్డ్, సీలింగ్, గయాళ భూములపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఏజెన్సీలో ఎల్.టి.ఆర్., పోడు భూములు, పోలవరం నిర్వాసితుల సమస్యలపై, ఉపాధి హామీ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. కులవివక్ష వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం ఆందోళన, పోరాటాలు నిర్వహించడంలో ముందు పెట్టిన ఉందన్నారు. రైతుల్ని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా ప్రజలు, రైతులతో కలసి పని చేస్తోందన్నారు. గ్రీన్ ఫీల్డ్ రైతులు, పామాయిల్, కోకో, నిమ్మ రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకై చేస్తున్న ఆందోళనలు, పోరాటాలకు మద్దతు తెలుపుతూ వారి ఉద్యమాలకు ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. పామాయిల్ కార్మికుల సమస్యలపై సంఘం పెట్టి పోరాడుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా 32వ మహాసభలు టి.నరసాపురంలో అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో జరుగుతున్నాయని అన్నారు ఈ మహాసభలకు టీ నర్సాపురం మండలం లో ఉన్న రైతాంగం కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు వ్యాపారవేత్తలు అభ్యుదయవాదులు సాతివేత్తలు విద్యావేత్తలు అన్ని రకాలుగా సహకరించాలని కోరారు ఈ మహాసభ జయప్రదానికి ప్రతి ఒక్కరూ చేయొద్దున అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రవి జిల్లా సహాయ కార్యదర్శి జి వెంకట్రావు జిల్లా కమిటీ సభ్యులు డి సత్యనారాయణ, టీ. సత్యనారాయణ, మండల నాయకులు గాంధీ, దుర్గమ్మ, చెల్లమ్మ, పద్మ, పాల్గొన్నారు.



## వరద బాధితులను ఆదుకోవాలి: సి.పి. యం




**వి.ఆర్ పురం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేఖరి):** పోలవరం బ్యాక్ వాటర్ ఒకపక్క వరదలు మరోపక్క రావడంతో మండలంలోని మూడు నుంచి నాలుగు నెలలుగా రహదారులు లేక, పంట పొలాలు పూర్తిగా ముంపుకు గురయినా రైతులందరూ తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, ప్రజలు కూలీలు పని లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం నిత్యవసరాలు పంపిణీ చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టం చెల్లించి వరద బాధితులందరికీ ఆర్థిక సహకారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో స్థానిక తహసిల్దార్ కు మంగళవారం నాడు వినతి పత్రం ఇచ్చారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సుమారు అయిదు సార్లు వరదరావడం అంటే వి.ఆర్ పురం మండలంలోని ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా పాలకులు పోలవరం ప్రాజెక్టు నిర్మించడంలో చూపే శ్రద్ధ నిర్వాసితుల పై చూపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అన్నారు. తక్షణమే నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున నిర్వాసితులందరికీ న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, మండల నాయకులు కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, ఎంపీటీసీ పూనేం ప్రదీప్ కుమార్, పోడియం శ్రీరామ్మూర్తి, తుర్రం బాబురావు, సవలం మారయ్య సర్పంచ్, గుండెపుడి లక్ష్మణరావు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యులు పిఎల్వి ప్రసాద్ 64వ జయంతి వేడుకలు

### -ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణానికి చెందిన ప్రజా వైద్యులు పి. ఎల్. వి. ప్రసాద్ 64 వ జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారంపూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ సతీమణి డాక్టర్ శోభారాణి, శ్రీశ్రీ డెంటల్ స్పెషాలిటీస్ అధినేత డాక్టర్ శ్రీనివాస్, మైలవరపు రాజేంద్రప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, అడ్డగర్ల సూరి, నలగంచి రాంబాబు, సోమ శంకర్, ఎర్రం శెట్టి శ్రీనివాస్, చాపల రమేష్, అమెరికా రాజు, దారపురెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తాడేపల్లిగూడెం పట్టణంలోని స్వర్గీయ డాక్టర్ పి ఎల్ వి ప్రసాద్ మునిసిపల్ స్పోర్ట్స్ ఏరీన కాంప్లెక్స్ నందు బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ పొంది ఈ నెల 28వ తేదీన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు కోయంబత్తూర్ లో నిర్వహించిన 68వ జాతీయ స్కూల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రన్నరప్ గా నిలిచినచిరంజీవి కొండ్రెడ్డి రాధ, పోతుల నవ్యను శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. వీరు అలంపురం సరస్వతి విద్యాలయ స్కూల్లో చదువుతున్నారని వివరించారు.

## పురుషోత్తపట్నంలోని అమ్మవారిని దర్శించుకున్న పలువురు నేతలు



**ఎటపాక, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేఖరి):** పురుషోత్తపట్నంలో శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి రోజున గుండాల ఎంపిటిసి దంపతులు, డివి శంకర్రావు దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన దుర్గా హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరికీ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి దంపతులు, డివి శంకర్రావు దంపతులు భోగాల వీరారెడ్డి దంపతులు, రంగారెడ్డి దంపతులు, కుందూరు నరేందర్ రెడ్డి, దంపతులు, బారెడ్డి నరేందర్ రెడ్డి దంపతులు, సుధాకర్ రెడ్డి దంపతులు, గోపిరెడ్డి దంపతులు, లక్ష్మారెడ్డి దంపతులు, ప్రగల్ల రమేష్ దంపతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రిని కలిసిన పాదం కృష్ణ



**జీలుగుమిల్లి, సెప్టెంబర్30 (తెలుగురాష్ట్రం విలేకరి):** బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజును గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిర్రి మాట్లాడుతూ“ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం విస్తరణ దిశగా తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైనవి అని అన్నారు. నియోజకవర్గంలో మరిన్ని పచ్చని ప్రదేశాలు, పార్కులు, చెట్ల నాటడం, పర్యాటకానికి తోడ్పడే బ్యూటిఫికేషన్ పనులను చేపట్టడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. డైరెక్టర్ పాదం కృష్ణ మాట్లాడుతూ “గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పర్యావరణ హిత కార్యక్రమాలను వేగవంతం చేస్తోందన్నారు. పోలవరం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు

## పోలేరమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయశ్రీ

**నాయుడుపేట, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**





శరవన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాయుడుపేట పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నేలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతులు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలేరమ్మకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు అమ్మవారికి పూజలు చేసి ఎమ్మెల్యే దంపతులతో పాటు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి, పోట్లపూడి రాజేష్, పెసల కిషోర్ బాబు, ఆకుతోట రమేష్, అవధానం సుధీర్, పలుకూరు ముత్యాలయ్య, వినుకొండ ధనంజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు



**పోలవరం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పోలవరం మండలంలో గత వారం రోజుల గా కురుస్తున్న వర్షాల కారణంగా పోలవరం నుండి కచేరి వెళ్లే రహదారి ఇరువైపులా ఉన్న పొలాలు నీట మునిగాయి గోదావరి వరద పోటు ఎత్తడంతో కడమ్మ స్లూయిజ్ వద్ద గేట్లను వరద నీరు పోటు ఎత్తడంతో కాలువ నుండి వచ్చే నీరు గోదావరిలోకి వెళ్లే దారి లేక పొలాలలో నీరు చేరడం జరిగింది పోలవరం పంచాయితీ పరిధిలో పలు గ్రామాల రైతులు వరి నాట్లు ఎంతో కష్టపడి ఖర్చు పెట్టి వరి సాగు చేశారు. వరద వల్ల దాదాపు 100 ఎకరాలు వరకు పూర్తిగా నీటి మునిగి పోవడంతో రైతులకు కన్నీరే మిగిలింది. వరద ముంపులో ఉన్న పొలాలకు తక్షణమే ప్రభుత్వం స్పందించి సర్వే చేసి పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతుల కోరారు. ఇలా మాటిమాటికి వరద వస్తు పోతూ ఉంటే వ్యవసాయంపై ఆధారపడిన రైతులు ఎలా బతకాలి. పేదవాడి జీవనం ఎలా కొనసాగుతుందని రైతులు పెట్టిన పెట్టుబడులు నేలపాలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సిద్ధిధాత్రి అలంకరణలో బాలా త్రిపుర సుందరి



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 30 (తెలుగురాష్ట్రం విలేకరి):** వీరంపాలెంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని సిద్ధి ధాత్రిగా మూల మంత్రంతో ప్రత్యేక అర్చనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేష సాయి దంపతులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కృష్ణ భూషణ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన చండీ హెూమ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ కార్యదర్శి జయలక్ష్మి గోపీనాథ్ దంపతులు పాల్గొని ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ సిద్ధి ధాత్రి దేవి ఈ తొమ్మిది రోజులు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న తర్వాత అమ్మ అనుగ్రహించే రూపమని తెలిపారు. ఈ సంవత్సరం నవరాత్రులు ఎక్కువ రోజులు రావడంతో అమ్మవారిని బుధవారం రాజరాజేశ్వరి దేవిగా ప్రత్యేక అలంకారాలు చేసి మూల మంత్రంతో విశేష అర్చనలు నిర్వహిస్తామని తెలిపారు. దుర్గాష్టమి కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com


# నేటి నుంచి మహిళల వన్డే వరల్డ్ కప్

## తొలి మ్యాచ్‌లో శ్రీలంకతో తలబడనున్న భారత్

**సుమారు 12 ఏళ్ల తర్వాత ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ తిరిగి భారతదేశానికి రానుంది. చివరి సారిగా 2013లో భారత్ దీనికి హెూస్ట్‌గా చేసింది. తాజాగా 2025లో జరగనున్న %Xజజ% మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌కు శ్రీలంకతో కలిసి భారత్ హెూస్టింగ్ చేయనుంది. ఈ టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుంది. కాబట్టి ఎక్కువ మ్యాచ్‌లు ఇండియాలోనే జరగనున్నాయి.**



సుమారు 12 ఏళ్ల తర్వాత ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ తిరిగి భారతదేశానికి రానుంది. చివరి సారిగా 2013లో భారత్ దీనికి హెూస్ట్‌గా చేసింది. తాజాగా 2025లో జరగనున్న %×జజ% మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌కు శ్రీలంకతో కలిసి భారత్ హెూస్టింగ్ చేయనుంది. ఈ టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుంది. కాబట్టి ఎక్కువ మ్యాచ్‌లు ఇండియాలోనే జరగనున్నాయి. మంగళవారం గౌహతీ వేదికగా ఈ టోర్నీ ప్రాంరభం కానుంది. నవంబర్ 2వ తేదీ వరకు ఈ టోర్నీ కొనసాగనుంది. ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో పాటు ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్, భారతదేశం సహా మొత్తం 8 జట్లు పాల్గొంటాయి.

ఈ 8 జట్లు గ్రూప్ స్టేజ్‌లో రౌండ్-రాబిన్ పోటీ, టాప్-4 సెమీఫైనల్‌కు, ఫైనల్ కొలంబోలో జరగనుంది. %×జజ% మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌లో ఇండియాలో జరిగే మ్యాచ్‌లు ప్రధానంగా ఈ నగరాల్లో జరగనున్నాయి. భారత్‌లో గౌహతి, బెంగళూరు, నవీ ముంబై, విశాఖపట్నంలో మ్యాచ్‌లు జరగనున్నాయి. మరికొన్ని శ్రీలంకలో కొలంబోలో జరగనున్నాయి.

ఇక ఈ టోర్నీలో భాగంగా మంగళవారం గువాహటిలో తొలి మ్యాచ్ భారత్, శ్రీలంక మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో భారత బ్యాటింగ్ లైనప్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం వహిస్తుంది. ఏడాదిలో జరిగిన నాలుగు వన్డేల్లో ఈమె సెంచరీలు సాధించింది. వాటిలో ఆస్ట్రేలియాపై వరుసగా సెంచరీలు ఉన్నాయి, సగటున 66.28 స్ట్రైక్ రేట్ 115.85. యువ ఓపెనర్ ప్రతీకా రావల్‌తో ఆమె భాగస్వామ్యాలు భారత టాప్ ఆర్డర్‌ను బలోపేతం చేశాయి. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రస్తుతం తన ఐదవ ప్రపంచ కప్ ఆడుతున్నాడు. ఈమెకు ఉన్న అనుభవంతో అధిక ఒత్తిడి సమయంలోనూ నిలకడ ప్రదర్శనతో మ్యాచ్‌కు ముందుకు తీసుకెళ్లగలదు.

**భారత్ అంచనా టీయ్:**

ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), స్నేహ రాణా, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్

**శ్రీలంక అంచనా టీమ్:**

హాసిని పెరెరా, చమరి అతపత్తు (కెప్టెన్ ), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, అనుష్క సంజీవని, కవిషా దిల్హారి, దేవ్మీ విహంగ, పియుమి వత్సలా, అచ్చిని కులసూర్య, ఉదేశిక ప్రబోధని, మల్కీ మదర

# కప్పు లేకుండానే క్రేజీ సెలబ్రేషన్స్..!

## ఈ కిరాక్ ఐడియా ఎవరిదంటే..?

**ఆసియా కప్ 2025ను టీమిండియా యువ జట్టు గెలుచుకుంది. పాకిస్థాన్‌ను మూడుసార్లు ఓడించి ఆధిపత్యం చాటింది. ఫైనల్‌లో తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో కప్పు సాధించారు. అయితే మ్యాచ్ తర్వాత ట్రోఫీ అందుకోడానికి నిరాకరించడంతో, పీసీబీ ఛైర్మన్ నఖ్వీ కప్పును తీసుకెళ్లారు.**




ఇటీవలె ముగిసిన ఆసియా కప్ 2025లో టీమిండియాకు ఎదురే లేకుండాపోయింది. ఈ టీమ్ కూడా యంగ్ టీమిండియా తుఫాన్ ముందు నిలువలేకపోయింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను అయితే టీమిండియా కుర్రాళు ముచ్చటగా మూడు సార్లు మట్టికరిపించారు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటింగ్ చేస్తూ ఆరంభంలో ఇబ్బంది పడినా తర్వాత తిలక్ సూపర్ బ్యాటింగ్ కప్పు మన సొంతమైంది.

అయితే ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత కాస్త డ్రామా చోటు చేసుకుంది. ఏసీసీ, పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకునేందుకు టీమిండియా ఆటగాళ్లు విముఖత వ్యక్తం చేశారు. దీంతో వేరే వాళ్లతో కప్పు అందించకుండా నఖ్వీ ఏం చేశాడంటే ఆ కప్పును తనతో పాటే తీసుకొని గ్రౌండ్ నుంచి బయటికి వెళ్లిపోయాడు. దీంతో టీమిండియా ఆటగాళ్లు కప్పు లేకుండా సెలబ్రేషన్స్ చేసుకున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ అండ్ టీమ్ చేసుకున్న సెలబ్రేషన్స్‌ను రీ క్రియేట్ చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నారు. కప్పు చేతిలో లేకపోయినా ఉన్నట్లు యాక్ట్ చేస్తూ చేసుకున్న సెలబ్రేషన్స్ వైరల్‌గా మారాయి. అయితే ఈ ఐడియా మాత్రం టీమిండియా యంగ్ పేసర్ అర్షదీప్ సింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మనిషి చూస్తే ఇంత అమయాకంగా ఉంటాడు. మైండ్‌లో ఇన్ని క్రేజీ ఐడియాలు ఉన్నాయా అంటూ ఆ విషయం తర్వాత క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

# పాక్ ఆటగాళ్లు మాపైకి వచ్చారు..

## మేం బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాం: తిలక్ వర్మ

**ఆసియా కప్ హీరో తిలక్ వర్మ మంగళవారం లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌ను సందర్శించాడు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో తిలక్‌వర్మ కరచాలనం చేశాడు. అతన్ని చూడడానికి పెద్దసంఖ్యలో అభిమానులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు అతడు తెలుగు, హిందీ, ఇంగ్లిష్‌లలో సమాధానం ఇచ్చాడు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈసందర్భంగా ఆసియా కప్‌లో టీమ్ఇండియా, పాకిస్థాన్**



**మూడుసార్లు తలపడ్డాయి. మొదటి రెండు మ్యాచుల్లో కంటే ఫైనల్‌లో పరిస్థితి కాస్త ఉద్రిక్తంగా కనిపించిందన్నాడు.**

**శంషాబాద్‌లో తిలక్ వర్మకు ఘనస్వాగతం**

'పాకిస్థాన్‌తో ఫైనల్‌మ్యాచ్‌లో టీమ్ఇండియా ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. దీంతో మేం కాస్త ఒత్తిడికి గురయ్యాం. అదే సమయంలో పాక్ ఆటగాళు ఇదే అదునుగా మాపైకి వచ్చారు. వారు భారీఎత్తున స్లెడ్జింగ్‌కు దిగారు. మైదానంలో జరిగిన సంభాషణలు ఇక్కడ చెప్పడం సమంజసం కాదు. ఆ సమయంలో మేం ఉద్రేకానికి గురికాలేదు. సంయమనం పాటించాం. ఎందుకంటే టీమ్ఇండియా మ్యాచ్ గెలవడమే ముఖ్యం. అనవసరంగా ఆవేశానికి గురై.. ఏదైనా చెడ్డ షాట్ ఆడితే వికెట్ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే వారికి మ్యాచ్ మధ్యలో సమాధానం ఇవ్వకుండా.. మ్యాచ్ పూర్తయ్యాకే విజయంతో జవాబు చెప్పాం' అని తిలక్ వర్మ అన్నాడు.

తను సాధించిన రెండు సెంచరీలకంటే కూడా, ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్ మీద ఆడిన ఇన్నింగ్సే తనకు ఫేవరెట్ అన్నాడు. తనను తీర్చిదిద్దిన చిన్ననాటి కోచ్ సలాంకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నాడు. విరాట్ కోహ్లి, సచిన్ తెండూల్కర్‌లా తాను కూడా కోచ్‌కు గౌరవ మర్యాదలు ఇస్తా అన్నాడు. అలాగే.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, బీసీసీఐకు కృతజ్ఞతలు తెలిపాడు.

# నీ వల్లే టీమ్ఇండియా తేలిగ్గా మ్యాచ్ గెలిచింది.. రవూఫ్ నీకు కృతజ్ఞతలు : రవిచంద్రన్ అశ్విన్



**ఆసియా కప్ ఫైనల్‌లో టీమ్ఇండియా పాకిస్థాన్‌పై నెగ్గి, విజేతగా నిలిచింది. అయితే ఈ విజయంలో పాక్ బౌలర్ హారిస్ రవూఫ్ కీలకపాత్ర పోషించాడు. ఈమేరకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అతడికి తన యూట్యూబ్ ఛానల్ వేదికగా కృతజ్ఞతలు తెలిపాడు. ఈ మ్యాచ్‌లో రవూఫ్ ధారాళంగా పరుగులు సమర్పించుకోవడాన్ని అశ్విన్ ఇలా వ్యంగ్యంగా విమర్శించాడు.**

తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు ప్రారంభంలో తడబడింది. 20 పరుగులకు మూడు కీలక వికెట్లు కోల్పోయింది. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో విఫలమయ్యారు. మిడిల్ ఆర్డర్‌లో నిలదొక్కుకొన్న తిలక్ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడి టీమ్ఇండియాకు విజయాన్ని అందించాడు. 53 బంతుల్లో 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన తిలక్ వర్మను.. అశ్విన్ కొనియాడాడు. అలాగే ఈ విజయంలో పాక్ పేసర్ హారిస్ రవూఫ్ కీలక పాత్ర పోషించాడని చురకలంటించాడు.

**శంషాబాద్‌లో తిలక్ వర్మకు ఘనస్వాగతం**

'తిలక్ వర్మ అత్యద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. క్లిష్ట సమయంలో ఒత్తిడి తట్టుకొని అతడు చక్కగా రాణించాడు. మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హారిస్ రవూఫ్‌నకు కృతజ్ఞతలు' అని రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. 'తిలక్ వర్మ.. స్పిన్‌ను చక్కగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్లు బాగా ఆడాడు. బంతిని ఎక్కువగా గాల్లోకి లేపకుండా నేల మీదుగా కొట్టడంలో సక్సెస్ అయ్యాడు. పిచ్‌కు తగ్గట్లుగా, తెలివిగా.. తన షాట్ల ఎంపికలో మార్పులు చేసుకున్నాడు. అతడు చివర్లో రవూఫ్ బౌలింగ్‌లో కొట్టిన సిక్స్ తేలికగా అనిపిస్తుంది. కానీ ఆ షాట్ ఆడటం చాలా కష్టం' అని అశ్విన్ విశ్లేషించాడు.

'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ చక్కగా బౌలింగ్ చేశారు. దీంతో భారత్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు చక్కటి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేదు. పాకిస్థాన్‌కు, శ్రీలంకకు మధ్య ఇదే తేడా. శ్రీలంక ఆటగాళ్లు.. భారత స్పిన్నర్లను చక్కగా ఎదుర్కొన్నారు. షాట్ల ఎంపిక కూడా పాకిస్థాన్ ఆటగాళ్లతో పోల్చుకుంటే.. వారిదే బాగుంది' అని రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో హారిస్ రవూఫ్ బౌలింగ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 3.4 ఓవర్లలోనే అతడు 50 పరుగులు సమర్పించుకున్న విషయం తెలిసిందే.

# గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కు గాయం..

## న్యూజిలాండ్‌తో టీ20ల నుంచి ఔట్



**ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ (%+శ్రీవఅఅ మీుఇుషవశ్రీశ్రీ%) న్యూజిలాండ్‌తో జరగనున్న మొదటి టీ20కు ముందు గాయపడ్డాడు. నెట్స్‌లో ప్రాక్టీస్ సెషన్‌లో మిచెల్ ఓవెన్ (%వీఱఎష్ట్రవశ్రీశ్రీ ఉషవఅ%) కొట్టిన బంతి మ్యాక్స్‌వెల్ ముంజేతిని బలంగా తాకడంతో అతని ఎముక విరిగింది. ఈ నేపథ్యంలో అతడు న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే టీమ్ఇండియాతో (%ఏముం XఅంఱుI%) త్వరలో జరగనున్న అయిదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కు కూడా గాయం వల్ల గైర్హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు గాను మ్యాక్స్‌వెల్ స్థానంలో జోష్ ఫిలిప్ (%జీశీంష్ట్ర ూష్ట్రఅశ్రీఅజూజూవ%) ఆడనున్నాడు. అలెక్స్ కారీ (%ూశ్రీవఇ జుతీవఎ%) బ్యాకప్ వికెట్ కీపర్ పాత్రను పోషించనున్నాడు. అయితే టీ20 వరల్డ్ కప్‌నకు (%Xజజ వీవఅం20 ఔశీతీశ్రీ్ఞ జబజూ%) ముందు ఆటగాళ్ల గాయాలతో ఆస్ట్రేలియా జట్టు సతమతమవుతోంది.**

శంషాబాద్‌లో తిలక్ వర్మకు ఘనస్వాగతం

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య మూడు టీ20ల సిరీస్ రేపటినుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 1, అక్టోబర్ 3, అక్టోబర్ 4న మ్యాచ్‌లు మౌంట్ మౌంగనుయ్ వేదికగా జరగనున్నాయి. అలాగే టీమ్ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులోభాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. అక్టోబర్ 25 నుంచి టీ20 మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# పెద్ద కథానాయకుల చిత్రాల షూటింగ్ షురూ..



తెలుగు సినిమా పరిశ్రమలో పెద్ద కథానాయకుల సినిమాలు ఏడాదికి రెండో, మూడో ఉంటాయి. తమ అభిమాన కథానాయకుడి సినిమాల కోసం అభిమానులు కూడా ఎదురుచూస్తుంటారు. వరుసగా దసరా, దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు వరుసగా వస్తుండటంతో కొత్త సినిమాల విడుదల తేదీలు కూడా ఒక్కొక్కటిగా ప్రకటిస్తున్నారు. దసరా బరిలో మిరాయ్, ఓజీ, కాంతార : చాప్టర్ 1 నిలిచాయి. నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ' మూవీకి సీక్వెల్‌గా వస్తున్న 'అఖండ 2 : తాండవం' డిసెంబర్ 5న విడుదల కానుంది. ఆ తర్వాత సంక్రాంతి పండుగ బరిలో సినిమాలు విడుదల కానున్నాయి. కథానాయకుడు చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు'. 'పండగకి వస్తున్నారు' అన్నది ఈ మూవీ ట్యాగ్‌లైన్. ట్యాగ్‌లైన్ చూస్తే సంక్రాంతికి విడుదలయ్యే సినిమా అనేది చెప్పకుండానే తెలుస్తుంది. విడుదల తేదీ మాత్రం ఇంకా చిత్ర యూనిట్ ప్రకటించలేదు. మరోవైపు ప్రభాస్ 'ది రాజాసాబ్' జనవరి 9న విడుదల కానున్నట్లుగా ప్రకటించారు. యువ కథానాయకుడు నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు'తో జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇక మిగిలిన డేట్స్ 12, 13 మాత్రమే. ఈ రెండు రోజుల్లో ఏదో ఒక రోజు చిరంజీవి సినిమా రావాల్సింది. మరోవైపు రవితేజ కూడా సంక్రాంతి సమరానికి సై అంటున్నాడు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఆయన నటిస్తున్న ఓ చిత్రం సంక్రాంతికి రిలీజ్ అవుతుందనే ఊహాగానాలు కూడా విన్పిస్తున్నాయి. జనవరి 13న రిలీజ్ డేట్ లాక్ చేసినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం జెట్‌స్పీడ్‌తో జరుగుతోన్న షూటింగ్ అక్టోబర్ నాటికి పూర్తవుతుందని, ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టి సంక్రాంతికి రంగంలోకి దించేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. చిరంజీవి సినిమా జనవరి 12వ తేదీ మాత్రమే అవకాశం ఉంది.

## హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు 'ఓజి' సినిమా ఉంది: చిరంజీవి



హైదరాబాద్: పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటించిన రీసెంట్ చిత్రం 'ఓజి'. ఈ సెప్టెంబర్ 25న విడుదలైన ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ సాధించింది. తాజాగా మెగా కుటుంబమంతా ఈ సినిమాను వీక్షించారు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమా గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సినిమాతో పవన్ ఫ్యాన్స్‌కి విందు ఇచ్చారని చిరు పేర్కొన్నారు. "నా కుటుంబంతో కలిసి ఓజి చూశాను. చిత్రంలోని ప్రతీ అంశాన్ని అస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలతో తెరకెక్కిన అద్భుతమైన అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. సినిమాలో భావోద్వేగాలకు లోటులేదు. సినిమాను ఆరంభం నుంచి చివరి వరకూ దర్శకుడు సుజీత్ అద్భుతంగా రూపొందించాడు. కళ్యాణ్ బాబుని స్క్రీన్ మీద చూసి ఎంతో గర్వపడ్డాను. ఆయన తన నటనతో ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కి పెద్ద విందు ఇచ్చారు. తమన్ తన ప్రాణం పెట్టి మ్యూజిక్‌ని అందించారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్ర యూనిట్‌కి నా అభినందనలు" అని చిరు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి చిత్రాన్ని చూసినప్పుడు దిగిన ఫోటోలను జత చేశారు.

## సరికొత్తగా'గత వైభవ'



ఎస్ఎస్ దుశ్యంత్, అశికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫాంటసీ డ్రామా 'గత వైభవ'. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్‌పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ చిత్ర టీజర్‌ని రిలీజ్ చేశారు. సరికొత్త కథతో తెరకెక్కిన ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందని నిర్మాతలు తెలిపారు. ఈ సినిమా నవంబర్ 14న విడుదల కానుంది. ఈ చిత్రానికి మ్యూజిక్ జూదా సాంధి, సినిమాటోగ్రఫీ విలియం జే డేవిడ్, ఎడిటర్ ఆశిక్ కుసుగొల్లి.

# 'రాజా సాబ్' ట్రైలర్ రిలీజ్..

### సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ వచ్చేసింది. ఈ ట్రైలర్ కోసం రెబల్ ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. వారి వెయిటింగ్ కు తెరదించుతూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో "రాజా సాబ్" ట్రైలర్ పండుగ ఫీస్ట్ ను అందిస్తూ రిలీజైంది. ఫన్, ఫియర్ తో పాటు వింటేజ్ ప్రభాస్ ను అల్ట్రా స్టైలిష్ గా చూపించిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ ను ఒక హిప్నాటిస్ట్ ఓ భారీ హవేలీలోకి తీసుకెళ్తడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అక్కడ అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటాయి. దానికి కారణం తాత (సంజయ్ దత్). సైకలాజికల్ గా అన్ని విద్యలు తెలిసి, ప్రేతాత్మలను నియంత్రిస్తూ బ్రెయిన్ తో గేమ్ ఆడుకునే ఆ తాత శక్తిని ఎదుర్కోవడం ఆసాధ్యం. 'అభీ దేఖ్ లీజియో%ొ%' అంటూ ఆ దుష్టశక్తిని ఎదుర్కొనేందుకు రాజా సాబ్ గా హవేలీలోకి అడుగుపెడతాడు ప్రభాస్. రాజా సాబ్ లుక్ లో ప్రభాస్ మేకోవర్, స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్ వన్స్ మోర్ అనేలా ఉంది. హవేలీలో జరిగిన ప్రతి ఘటన ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా పిక్చరైజ్ చేశారు దర్శకుడు మారుతి. మొసలితో ప్రభాస్ చేసిన ఫైట్, దుష్టశక్తులతో పోరాడే తీరు ట్రైలర్ లో హైలైట్ గా నిలుస్తోంది. ఈ హారర్ ఎలిమెంట్స్ తో పాటు బ్యూటిఫుల్ హీరోయిన్స్ తో ప్రభాస్ చేసిన ఫన్, రొమాంటిక్ సీన్స్ మరో ఆకర్షణగా మారాయి. "రాజా సాబ్" ట్రైలర్ లోని హై టెక్నికల్ వ్యాల్యూస్, సీజీ వర్క్స్ ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఎంత అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మించిందో చూపిస్తున్నాయి. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి తను ప్రామిస్ చేసినట్లే రొమాంటిక్ హారర్ కామెడీ జానర్ లో వింటేజ్ ప్రభాస్ తో ఒక ఫుల్ మీల్స్ లాంటి మూవీని హౌస్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందించినట్లు ట్రైలర్ ప్రూవ్ చేస్తోంది. వచ్చే సంక్రాంతి పండక్కి జనవరి 9న "రాజా సాబ్" వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రంతో బాక్సాఫీస్ రికార్డుల్లో రెబల్ స్టార్ ప్రభాస్ కొత్త రికార్డులు సృష్టించబోతున్నారు.



# ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా..

**తనకున్న అరుదైన వ్యాధి గురించి చెప్పిన సల్మాన్ ఖాన్!**

**అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్**

**ట్రైజెమినల్ న్యూరల్జియా అనే నరాల సమస్యతో ఏళ్లుగా పోరాటం**

**నొప్పి భరించలేక ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చాయన్న సల్మాన్**

వెండితెరపై తన కండలతో విలన్లను మట్టికరిపించే బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, నిజ జీవితంలో ఓ భయంకరమైన నొప్పితో పోరాడుతున్నారు. ఆ నొప్పి భరించలేక కొన్నిసార్లు ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చాయని చెప్పి ఆయన అభిమానులను, సినీ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేశారు. ఏళ్లుగా తనను వేధిస్తున్న ఓ అరుదైన వ్యాధి గురించి సల్మాన్ తాజాగా పంచుకున్న విషయాలు అందరినీ కలచివేస్తున్నాయి. ప్రముఖ బాలీవుడ్ నటీమణులు ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ ట్వింకిల్ అండ్ కాజోల్' అనే టాక్ షోకు సల్మాన్ ఖాన్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి సంబంధించిన అనేక విషయాలను పంచుకున్నారు. ఈ క్రమంలోనే తాను 'ట్రైజెమినల్ న్యూరల్జియా' అనే అరుదైన నరాల వ్యాధితో కొన్నేళ్లుగా బాధపడుతున్నట్లు వెల్లడించారు. "ఈ వ్యాధి వల్ల కలిగే నొప్పిని మాటల్లో వర్ణించలేం. అది ఎంత తీవ్రంగా ఉంటుందంటే, నాకు ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చేవి. ఆ బాధను తట్టుకోవడం చాలా కష్టం" అని సల్మాన్ భావోద్వేగంతో తెలిపారు. ట్రైజెమినల్ న్యూరల్జియా అనేది ముఖ భాగంలోని నరాలను తీవ్రంగా ప్రభావితం చేసే ఒక నాడీ సంబంధిత రుగ్మత. దీనివల్ల ముఖంపై మెరుపులాంటి, భరించలేని నొప్పి కలుగుతుంది. బ్రష్ చేయడం, తినడం, మాట్లాడటం వంటి చిన్న పనులు కూడా విపరీతమైన నొప్పిని కలిగిస్తాయి. సల్మాన్ చాలా కాలంగా ఈ సమస్యతో పోరాడుతున్నట్లు వివరించారు. ఇక గత కొంతకాలంగా సల్మాన్ ఖాన్ కెరీర్ కూడా ఆశించిన స్థాయిలో లేదు. షారుఖ్ ఖాన్ 'పఠాన్' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసినప్పటికీ, ఆయన హీరోగా నటించిన 'సికిందర్' వంటి భారీ అంచనాల చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ప్రస్తుతం ఆయన 'గాల్వన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఒకవైపు కెరీర్‌లో ఒడిదొడుకులు, మరోవైపు తీవ్రమైన ఆరోగ్య సమస్యతో పోరాడుతున్నప్పటికీ, తన బాధను ధైర్యంగా పంచుకున్న సల్మాన్ తీరుపై అభిమానులు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.



## ఈడీ విచారణకు హాజరైన ఊర్వశి రౌతేలా

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో నటి ఊర్వశి రౌతేలా విచారణ**

**ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో హాజరు**

**1ఎక్స్‌బెట్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నలు**

**ఇటీవలే క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాల విచారణ**

**గతంలో మహాదేవ్ యాప్ కేసులోనూ పలువురు సెలబ్రిటీల ప్రమేయం**

ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్త చట్టం

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా ఈ కేసులో ప్రముఖ నటి, మోడల్ ఊర్వశి రౌతేలా నేడు ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. 1%ఇదీవ్% అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెను అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ నెలాఖరున విచారణకు హాజరు కావాలంటూ ఈడీ అధికారులు ఊర్వశికి గతంలోనే సమన్లు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మంగళవారం ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ కేసులో సెలబ్రిటీల ప్రమేయంపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఊర్వశికి ముందు, ఇదే కేసుకు సంబంధించి భారత మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ అధికారులు విచారించారు. 1%ఇదీవ్% యాప్ ప్రచార ఒప్పందాలకు సంబంధించి వారి నుంచి వివరాలు సేకరించినట్లు తెలిసింది. సైప్రస్ కేంద్రంగా పనిచేసే 1%ఇదీవ్% సంస్థ, ప్రపంచంలోని అతిపెద్ద ఆన్‌లైన్ క్యాసినోలలో ఒకటిగా పేరుపొందింది. అనేక దేశాల్లో ఆర్థికపరమైన అవకతవకల ఆరోపణలు ఎదుర్కొని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో తమ సేవలను నిలిపివేసింది. గతేడాది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మహాదేవ్ సత్తా యాప్ కుంభకోణం తరహాలోనే ఈ కేసు కూడా కొనసాగుతోంది. ఆ కేసులో రణ్‌బీర్ కపూర్, శ్రద్ధా కపూర్ వంటి పలువురు సినీ తారలను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పార్లమెంటులో ఒక కొత్త బిల్లును ఆమోదించింది. డబ్బుతో కూడిన అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339